


# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com




నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 26 డిసెంబర్ 2025 6 పేజీలు


# కొండెక్కిన... కోడిగుడ్డు



## - గుడ్ల ధరలతో సామాన్యుడికి గుదిబండ
## - డజను రూ.96కి చేరిన కోడిగుడ్ల ధరలు
## - గుడ్ల ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతిపై పెరిగిన భారం



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సామాన్యుల ఆహారంలో ముఖ్యమైన ప్రోటీన్ వనరుగా భావించే కోడిగుడ్లు ఇప్పుడు సామాన్యుడికి దూరమవుతున్నాయి. సాధారణంగా చౌకగా లభించే గుడ్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కార్తీక మాసంలో మాంసాహార వినియోగం తగ్గడంతో చికెన్, మటన్ ధరలు కొంతమేర తగ్గినా, కోడిగుడ్ల ధర మాత్రం ఊహించని స్థాయిలో పెరిగింది. ప్రస్తుత మార్కెట్‌లో డజను కోడిగుడ్ల ధర ఏకంగా రూ.96 వరకు చేరింది. ఒక్క గుడ్డు ధర రూ.8కు పైగా పలకడం పేద, మధ్యతరగతి కుటుంబాలను తీవ్రంగా ఆలోచింపజేస్తోంది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, ఇటీవల కోడిగుడ్ల సరఫరా గణనీయంగా తగ్గడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారింది. చలికాలం ప్రభావం, దాణా ధరల పెరుగుదల, కోళ్ల ఉత్పత్తి తగ్గడం వంటి అంశాలు గుడ్ల సరఫరాపై ప్రభావం చూపుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు, పాఠశాల పిల్లలు, వృద్ధులు, రోగులు ఎక్కువగా గుడ్లపై ఆధారపడటం వల్ల డిమాండ్ మాత్రం తగ్గకపోవడంతో ధరలు మరింత పెరిగాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. 2లో

ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా

# ఎల్లయ్య చెరువు పునరుద్ధరణ

## - ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఎల్లయ్య చెరువు పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డులో ఉన్న ఎల్లయ్య చెరు వు అభివృద్ధి పనులకు సంబంధించి రూ.3.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ట్యాంక్‌బండ్ నిర్మాణానికి ఆయన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,కాలక్రమేణా జీవం కోల్పోయిన ఎల్లయ్య చెరువును పునరుజ్జీవింపజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.పట్టణ ప్రజలకు విహార వేదికగా, విశ్రాంతి కేంద్రంగా మారేలా ట్యాంక్‌బండ్ తరహాలో చెరువును అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కల్కి చెరువు మాదిరిగా సుందరీకరణ పనులు చేపట్టి, చెరువు పరిసర ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు.ఈ అభివృద్ధి పనుల వల్ల అభివృద్ధి వేగవంతం అవుతుందని, ప్రజలకు (మిగతా 2లో)



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు




**సూర్య కామారెడ్డి టౌన్**

యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు అని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ఈ సందర్భంగా తెలియజేశారు. యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని, అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ముత్యంపేట్,కామారెడ్డి, కాకతీయ నగర్, చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ (మిగతా 2లో)

2025లో మూడు కోట్ల విలువైన

# 1,834 ఫోన్ల రికవరీ



## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈ సంవత్సరం రూ. 3 కోట్ల విలువైన 1,834 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందించామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా 112 (మొత్తం విలువ సుమారు 18 లక్షలు) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ మొబైల్ (మిగతా 2లో)

# 2025లో మూడు కోట్ల విలువైన 1,834 ఫోన్ల రికవరీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి, ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలని బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరంగా మారిందని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం అనేది కేవలం పరికరాన్ని కోల్పోవడమే కాకుండా, వ్యక్తిగత మరియు ఆర్థిక భద్రతకు కూడా ప్రమాదంగా మారుతుందని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, సిమ్ కార్డ్‌ను బ్లాక్ చేసి అదే నంబర్‌తో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సీఈఐ ఆర్ వెబ్‌సైట్‌లో ఐ ఎం ఈ ఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ బాలరాజు 6 మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిరంతరంగా మొబైల్ రికవరీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ బృందం ద్వారా ప్రతి నెల 150కు పైగా మొబైల్ ఫోన్లు రికవరీ చేస్తున్నామని, ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారు రూ. 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశామని పేర్కొన్నారు. ఇటీవల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 15 రోజుల్లో 112 మొబైల్ ఫోన్లు (సుమారు ?18 లక్షల విలువ) రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,281 మొబైల్ ఫోన్లు (సుమారు ?6.85 కోట్ల విలువ) రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృంద సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఇప్పటివరకు రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు సంబంధిత బాధితులకు తెలియజేయబడతాయని, వారు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజు(ఫోన్: 8712686114) ని సంప్రదించి అవసరమైన ధృవపత్రాలు చూపించి తమ మొబైల్ ఫోన్లను స్వీకరించవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ల ద్వారానే సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని జిల్లా పోలీసులు సూచించారు.

## కారును ఢీ కొట్టిన పాఠశాల బస్సు

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య- భిక్కనూరు**




స్కూల్ బస్సు కారును ఢీకొన్న సంఘటన భిక్కనూరు మండల కేంద్ర శివారులో టోల్ ప్లాజా సమీపంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాల్కొండ మండలంలోని వన్నెల్(బి) గ్రామానికి చెందిన కృష్ణవేణి హైస్కూల్ బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో ముందు ఉన్న కారును ఢీకొట్టింది. దింతో కారు ముందర ఉన్న మరో స్కూల్ బస్సు కు ఢీకొట్టగా బస్సు కు బస్సుకు మధ్యలో కారు ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి అపాయం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో ఒక బస్సులో 60 మంది ఇంకో బస్సులో 40 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కసారిగా విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. అదృష్టవత్తు ఎవరికి ఏమి జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారు డ్రైవర్ కు మాత్రం స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని బస్సులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదం వల్ల టోల్ ప్లాజా పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.

## లచ్చపేట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం..

**- ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు - హైదరాబాద్ తరలింపు.**

**సూర్య కామారెడ్డి**



మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామా శివారులో లారీ బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని హైదరాబాద్ హాస్పిటల్‌కి తరలించడం జరిగింది, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ లో చేరిన వాడి సర్పంచ్ వార్డ్ సభ్యులు

**సూర్య వేల్పూర్**

మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందిన సర్పంచ్ గోలి రమ్య, ఉపసర్పంచ్ గోలి లింబాద్రి, అలాగే వార్డు సభ్యులు సౌజన్య, శ్రీధర్, మోహన్ ,మాధురి, నాయకులు దాస్ లు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి తెలిపారు. మోర్తాడ్ లోని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారని అన్నారు. వారికి ముత్యాల సునీల్ రెడ్డి కాంగ్రెస్ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేందర్, రమేష్, సాయి కృష్ణ, వేణు, మధు, అశోక్ ,నరసయ్య, సతీష్ లు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు. ఆయన గురువారం బోనాల్,కొర్పోల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోనాల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా రాజాగౌడ్, కొర్పోల్ గ్రామ అధ్యక్షుడిగా బ్యాగరి సాయిలును ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం బోనాల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఎల్లారెడ్డి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. అప్పటివరకు కార్యకర్తలు సమన్వయం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూదాం సాయిలు, మాజీ ఎంపీటీసీలు గన్ను నాయక్,విట్టల్,రూప్ సింగ్,మాజీ సర్పంచ్ లు గాండ్ల నర్సింలు,బండి నర్సింలు,సాయ గౌడ్,శ్రీకాంత్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాముని శ్రీనివాస్,దాసరి పరువయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ కే ఆర్ సురేష్ రెడ్డి కి ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు


**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోని జలాల్పూర్ శ్రీ రంగనాథస్వామి గుడి దగ్గర రాజ్యసభ ఎంపీ కె.ఆర్ సురేష్ రెడ్డి ఎంపీ ల్యాండ్స్ 2025-26 నుండి 5లక్షలు సీసీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా కమ్మర్ పల్లి మండలంలోని చౌటుపల్లి నివాసగృహంలో కెఆర్ సురేష్ రెడ్డి కి శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ రంగనాథ స్వామి ప్రతిమ ఇచ్చి శాలువా తో సన్మానం చేశారు,కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండేటి అచ్చాలు మోహన్ రెడ్డి లిఫ్ట్ చెర్మన్ గడ్డం గంగారెడ్డి కమిటీ సభ్యులు జక్క నర్సారెడ్డి కుంట లక్ష్మణ్ అనిల్ పాల్గొన్నారు.

## రామేశ్వర్ పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఉండే గ్రామానికి చెందిన బాల్ చంద్రం చెప్పారు. గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, అలాగే మండలంలోని తిప్పాపూర్ సర్పంచ్ కుంట లింగారెడ్డి వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలచంద్రం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండెక్కిన... కోడి గుడ్డు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇటీవల కూరగాయల ధరలు కూడా భారీగా పెరగడంతో గృహిణులు నెలవారీ బడ్జెట్ సమతుల్యం చేయలేక ఇబ్బంది పడుతున్నారు. రోజువారీ కూరగాయలతో పాటు గుడ్లు కూడా ఖరీదవ్వడం సామాన్యులపై ద్విగుణ భారం మోపుతోంది. ముఖ్యంగా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు గుడ్ల కొనుగోలును తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. “ముందు రోజుకు రెండు మూడు గుడ్లు కొనేవాళ్లం, ఇప్పుడు ధరలు చూసి ఒక్క గుడ్డుతో సరిపెట్టుకుంటున్నాం” అని వినియోగదారులు వాపోతున్నారు. వచ్చే రోజుల్లో పరిస్థితి మెరుగుపడకపోతే గుడ్ల ధరలు మరింత పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వం సరఫరా వ్యవస్థపై దృష్టి సారించి, ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. లేకపోతే సామాన్యుల పౌష్టికాహారంలో కీలకమైన కోడిగుడ్లు విలాస వస్తువుగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా ఎల్లయ్య చెరువు పునరుద్ధరణ.

(మొదటి పేజీ తరువాయి)

ఉదయాన్నే వాకింగ్, సాయంత్రం విహారానికి అనువైన ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. చెరువుల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్ తరాలకు ఇది ఆస్తిగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు పనికిమాలిన రాజకీ యాలు చేయడం సరికాదని పోచారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మేలు కోసం చేపడుతున్న పనులను రాజకీయ రంగు పులిమే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు జంగం గంగాధర్, కృష్ణారెడ్డి, ఎజాస్, నార్ల సురేష్, రవీం దర్, వెంకన్న గుప్తా, మోహన్ నాయక్, మహమ్మద్ గౌస్, ఎండీ దావూద్, వాహబ్, అఫ్రోజ్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

(మొదటి పేజీ తరువాయి)

వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇందుప్రియ గారు మాట్లాడుతూ,ప్రేమ,క్షమ, సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి,ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కుల,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ,ఆనందం, పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు. అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో, పాల్గొని, ప్రజల సుఖసంతోషాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని, ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, శంకర్ రావు, చాట్ల వంశీ, సలీం,గడ్డమీది మహేష్, రంగ రమేష్, నర్సుల్ల మహేష్, బండారి శ్రీకాంత్, పండు శ్రీకాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్లకు సన్మానం.

**సూర్య , నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నాగిరెడ్డిపేట్ గ్రామ సర్పంచ్ మన్నె వెంకట్, ఉప సర్పంచ్ బాలాజీ, గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ గులాం హుస్సేన్, లను గురువారం రజక సంఘం నాయకులుపూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ..గ్రామ ప్రజల మధ్య నిత్యం ఉంటూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు చాకలి గోపాల్, సెక్రటరీ చాకలి నర్సింలు, క్యాషియర్ చాకలి యాదగిరి, సంఘం సభ్యులు నాగయ్య. సాయిలు. కిష్టయ్య. యాదగిరి. బాబురావు, శ్రీకాంత్,కిరణ్, కాంగ్రెస్ నాయకులు, సాయ గౌడ్ , హనుమాన్లు, తదితరులు పాల్గొన్నారు.



# వేల్పూర్ మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగే ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని చర్చి పరిసర ప్రాంతమంతా పండగ వాతావరణంతో కలకలలాడింది .క్రిస్మస్ వేడుకల భాగంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. సిలువ ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థన గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు.



శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల ఈ కార్యక్రమం కొనసాగింది. ఉదయం నిర్వహించిన ఆరాధనకు చర్చిల ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు.చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. చర్చిలలోని ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని పాస్టర్లు చదివి వినిపించారు.ప్రేమ త్యాగం మానవత్వం వంటి విలువలను ఈ ప్రపంచానికి ఎంతో అవసరం ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఈ సందర్భంగా పాస్టర్లు చదివి వినిపించారు. ఇందులో భాగంగా ఒకరు ఒకరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# అడిషనల్ డీసీపీ సుదర్శన్‌కు ఘన సన్మానం

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడకు చెందిన అడిషనల్ డీసీపీ మంత్రి సుదర్శన్‌ను బాన్సువాడ పట్టణ ప్రముఖులు గురువారం ఘనంగాసన్మానించారు.పోలీస్ శాఖలో అంచెలంచెలుగా ఎదిగి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ డీసీపీగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన బాన్సువాడకు విచ్చేయగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆయన సన్నిహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు అడిష నల్ డీసీపీ సుదర్శన్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు.ఆయన సాధించిన ఈ ఉన్నత పదవి బాన్సు వాడ ప్రజలకు గర్వ కారణమని పలువురు పేర్కొ న్నారు.కార్యక్రమంలో మాట్లాడిన



అడిషనల్ డీసీపీ సుదర్శన్ తన బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాను బాన్సువాడ పటట్టణానికిచెందినవాడి నని,ఇంటర్మీడియట్ వరకు బాన్సువాడ లోనే విద్యను అభ్యసించినట్లు తెలిపారు.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి పోలీస్ శాఖలో చేరి కష్టపడి,పట్టుదలతో పని చేస్తూ ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఉద్యోగ నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజా సేవ భావన ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగితే ఏదైనా సాధించగలరని యువతకు సూచించారు.తనపై నమ్మకం ఉంచి,ఎల్లప్పుడూ ప్రోత్సహించిన బాన్సువాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మ ద్ అబ్దుల్ ఖాలెక్,మాజీ కౌన్సిలర్లు నార్ల నందకిషోర్, అమీర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సాగర్ సిందే, మాజీ వార్డ్ సభ్యులు పంతులు రాము, సీపీఎం నాయకులు ఖలీల్, డీసీపీ సుదర్శన్ సోదరులు మంత్రి మధుసూదన్, మంత్రి మనోజ్ కుమార్ పాల్గొన్నారు. పట్టణ పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావ రణంలో సాగగా,డీసీపీ సుదర్శన్‌కు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు 'కుటుంబ భరోసా' ఆర్థిక సాయం

**సూర్య కామారెడ్డి టౌన్**

అనారోగ్యం మరియు ప్రమాదాల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా 'కుటుంబ భరోసా' సంస్థ తన వంతు సాయం అందిస్తోంది. కామారెడ్డి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గురువారం రాష్ట్ర యూనియన్ సహకారంతో జిల్లా మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి టౌన్‌కు చెందిన దీకొండ వెంకటేశం గత కొన్ని నెలల క్రితం పక్షవాతానికి గురై, ప్రస్తుతం ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారు. అలాగే, వేముల రవికుమార్ అనే వ్యక్తికి కాలు విరగడంతో గత



రెండు నెలలుగా పనులకు వెళ్లలేని స్థితిలో పరిమితమయ్యారు. వీరిద్దరి దయనీయ స్థితిని గమనించిన కుటుంబ భరోసా సభ్యులు, ఒక్కొక్కరికి 10,000 రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు.రాష్ట్రవ్యాప్త సేవలలో భాగంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుటుంబ భరోసా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు వందలాది మంది బాధితులకు చేయూతనిచ్చామని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, క్యాషియర్ భూపాల్, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, కార్యదర్శి గోపి,క్యాషియర్ ప్రసాద్‌తోపాటు సభ్యులు శ్రావణ్, శమీర్, శ్రీనివాస్, శీను, సంతోష, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన వీరన్న గుట్ట సర్పంచ్

**సూర్య రెంజల్**



సహాయ సహకారాలు అందించాలంటూ ఎస్సై చంద్రమోహన్‌ను వీరన్న గుట్ట గ్రామానికి చెందిన సర్పంచ్ ఎత్తరి మాధవి సాయిలు ఘనంగా సన్మానించారు. గురువారం రెంజల్ మండలంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైని వీరన్న గుట్ట సర్పంచ్ మాధవి సాయిలు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మాలశాలువ తో ఎస్సై ని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా పోలీసుల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గ్రామ సర్పంచ్ గా సిసి కెమెరాలను ప్రధాన కూడలిల వద్ద ఏర్పాటు చేయాలని సర్పంచ్ కు ఎస్సై సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజ గౌడ్, సత్యం గౌడ్, రమేష్ గౌడ్, పోచమల్లు, ఎత్తరి పెద్ద సాయిలు, గంగాధర్ గౌడ్,ఎత్తరి సాయిలు, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ జయంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ జయంతిని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశంలోని మహోన్నత వ్యక్తిగా పాలన చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని కొనియాడారు. ఆయన దేశంలోని రహదారులపై దృష్టి సారించి ఎంతో ప్రతిష్టాత్మకంగా వేరే దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో వేల్పూర్ మండల మాజీ సర్పంచ్ రాధా మోహన్, బిజెపి సీనియర్ నాయకులు బాల్కొండ బిజెపి కన్వీనర్ మల్కన్న గారి మోహన్, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి, బిజెపి నాయకులు జెల్లా ప్రవీణ్, మొండి రవి, బాస గంగాధర్, మంగలి శ్రీకాంత్, కొండల కిషన్, జెల్లా అశోక్, పన్నాల శివపాల్, పన్నాల గంగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్‌లో ఆరట్టు మహోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి అరట్టు మహోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా జరిపారు. రామాలయం నుండి అయ్యప్ప ఆలయం వరకు స్వామివారి ఊరేగింపులు చేసి అయ్యప్ప మహోత్సవాన్ని నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో అయ్యప్ప స్వాముల కీర్తనలతో భాజ భజేంద్రిలతో స్వామివారిని ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బస్వాపూర్ గ్రామంలోని బాప్టిస్ట్ చర్చిలో మంగళవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన్ని క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతనూరి సిద్దరాములు,ఎల్లం,మామిడి మధు,మండల యువజన కాంగ్రెస్ నాయకులు రామగల్ల బాబు, మిద్దె లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ప్రజా ప్రతినిధులు

**సూర్య-ముప్కాల్**



మండల కేంద్రంలోని ఇటీవల ఎన్నికైన, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మోర్తాడ్‌లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ప్రజా ప్రభుత్వ ఆకర్షణీయమైన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళే లక్ష్యంగా తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నయ్య,వార్డు మెంబర్లు సతీశ్, శ్రీధర్, మయూర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముల శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, గోపీ,మల్లారెడ్డి,అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వపూర్‌లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్‌లో గురువారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ థామస్ చర్చిలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ విల్సన్, కమిటీ సభ్యులు కిరణ్,డేవిడ్,స్టువర్ట్ శ్యాం కుమార్, శ్రీల మైత్రి, సెక్రటరీ రాణి,సండే స్కూల్ టీచర్ ప్రవలిక,యూత్ సెక్రటరీ శ్రీను, సంఘ పెద్దలు రవి కుమార్,దేవరాజు,రాజు సల్మోహన్,దేవదాస్, ఇజ్రాయిల్, యోహాను, యూత్ సభ్యులు నూతన్, హానూక్,ప్రణయ్,ఇసాక్, రాజేష్, చందు,రవి పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య బోధన్**



కోటగిరి మండలం వల్లభాపూర్, పోతంగల్ మండలం దోమలేడ్గీ, టాక్లి గ్రామాలలో జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు 25వ తేదీ గురువారం పంపిణి చేశారు. కార్యక్రమంలో 1000 జీవాలకు మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు దేవిక (దోమలేడ్గీ), పద్మావతి,(టాక్లి), పుష్పవతి (వల్లభాపూర్), ఉపసర్పంచులు వరుణ్ భీంరావ్ (దోమలేడ్గీ) సురేఖా (ఎత్తొండ), సాయిలు (వల్లభాపూర్), కురుమ సంఘం అధ్యక్షులు శంకర్, పశువైద్యులు సురేష్ సిబ్బంది సుధీర్, గోపాలమిత్ర తుకారాం, పశుమిత్ర రాజేశ్, అటెండర్ సతీష్, జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులది అర్బాటం తప్పా చేసింది ఏమి లేదు...

**సూర్య, భీంగల్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో భీంగల్ పట్టణానికి చేసింది ఏమి లేదని, రెండేండ్లలో తట్టెడు మన్ను కూడ పోయలేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోదిరే నర్సయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నాల భగత్ విమర్శించారు. గురువారం భీంగల్ పట్టణంలోని ఎల్జే ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 2018 లోఅధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి గా ఉన్న వేముల ప్రశాంత్ రెడ్డి మున్సిపల్ అభివృద్ధి కొరకు రూ 25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తరువాత 8 ఆగస్ట్ 2023 న పట్టణంలోని వివిధ అభివృద్ధి పనుల కొరకు రూ 10 కోట్లతో జీవో ను అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విడుదల చేయించారని పేర్కొన్నారు. అట్టి జీవో ద్వారా పట్టణం లోని వివిధ వార్డ్ ల్లో అభివృద్ధి పనులను గుర్తించడం, గుర్తించిన పనులకు టెండర్లు వేయడం జరిగిందని తెలిపారు. తీరా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత టెండర్లు అయిన పనులను అగ్రిమెంట్ కాకుండా నిలిపి



వేయడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ అయిన పనులను కాకుండా చేయడం ద్వారా అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి పేరు రాకుండా చేయడం లో కాంగ్రెస్ నాయకులు విజయం సాధించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రి గా ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసిన పనులకు పేర్లు మార్చి తిరిగి శంకుస్థాపన లు చేయడం ద్వారా ప్రజల్లో ప్రశాంత్ రెడ్డి పై ఉన్న అభిమానం తుడిచి వేయలేరని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన పనులకు కాకుండా అదనపు నిధులు సాధించి పట్టణం అభివృద్ధి కొరకు పాటు పడాలని సవాల్ విసిరారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన 10 కోట్ల అభివృద్ధి పనులతో పాటు 25 కోట్ల అభివృద్ధి పనుల్లో మిగిలిన కోటి 50 లక్షల కళ్యాణ మండపం నిధులు మొత్తం 11.50 కోట్లతో పనులు చేస్తున్నామని తిరిగి శంకుస్థాపన చేయించడం సిగ్గు చేటని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రి గా పని చేసిన వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయించిన పనులను తిరిగి మంజూరు చేయించినట్టు చెప్పుకోవడం ప్రజలు గమనించాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కొరకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. జీవో లు మార్చినంత మాత్రాన ప్రజల్లో ప్రశాంత్ రెడ్డి పై ఉన్న అభిమానం ఎటు పోదని, అభివృద్ధి చేసింది ఎవరో అడ్డుకుంటుంది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం లో బీఆర్ఎస్ నాయకులు సతీష్ గౌడ్, మల్లెల ప్రసాద్, మూత లింబాద్రి, రాజు నాయక్, పతాని లింబాద్రి, నల్లూరి లింబాద్రి, ఇక్రమ్, రతన్ రాజ్, అశోక్, రామకృష్ణ, చరణ్, సాదు, సునిల్, సాగర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు.
- ఏసుక్రీస్తు బోధనలు, ఆరాధనలతో మార్మోగిన చర్చిలు.
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవో పార్థసింహారెడ్డి.

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



మండలంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి తో పాటు, హెరీలీ ల్యాబ్ చర్చిలలో ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల చర్చిల్లో పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి. పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యేసుక్రీస్తు చూపిన ప్రేమ ,దయ, కరుణ ,శాంతి సందేశం అందరికీ ఆదర్శమని ఆయన చూపిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. అనంతరం పాస్టర్ రవి, ఆర్డీవో పార్థసింహారెడ్డి, ని పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మనుయేల్ మినిస్ట్రీస్ చర్చ్ పాస్టర్ పాల్ సుధాకర్, గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ గులాం హుస్సేన్, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ సర్పంచ్ నల్లగొండ పద్మ ఎర్రన్న కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలంలోని ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన శ్రీరాంపుర్ గ్రామానికి చెందిన సర్పంచ్ నల్లగొండ పద్మ ఎర్రన్న, వారితోపాటు ఉపసర్పంచ్ పెద్ద విలాస్ అలాగే వార్డు సభ్యులు ఎర్రన్న విలాస్ సురేష్ బుర్రన్న మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో గురువారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారికి ముత్యాల సునీల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు చిన్నయ్య చరణ్ వినోద్ విలాస్ రాకేష్ మహబూబ్ సురేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలికి సన్మానం

- మర్యాద పూర్వకంగా కలిసిన మెండోరా బీసీ మండల అధ్యక్షురాలు సైని కళావతి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**




మెండోర మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు అగు గైనీకాడి విజయలక్ష్మిను మర్యాద పూర్వకంగా కలిసి, మెండోరా మండల మహిళా అధ్యక్షురాలు సైని కళావతి సన్మానించడం జరిగింది. వారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి వున్నారు, అయన మాట్లాడుతు సర్పంచ్ ఎన్నికల్లో జి ఒ నొమ్బెర్ 56 పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు 23% రిజర్వేషన్ తో నిర్వహిస్తామని తెలిపారు. కాని స్థానిక ఎన్నికల్లో 17.39% మాత్రమే బీసీ లకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగినది.కాని గ్రామీణ ప్రాంతంలో బీసీ లు చాలా చైతన్య వంతులను అని తెలియ చేయడానికి నిదర్శనం. బీసీ లు సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొని సుమారు 50% బీసీ లు సర్పంచ్‌లుగా ఎన్నిక అయినారు. ఎక్కడైతే జనరల్ స్థానంలో ఓసీ లు పోటీ చేసిన బీసీ అభ్య ర్థులు గెలుపొందినరు. కావున ఇపుడైనా రాజకీయ పార్టీలు వచ్చే పార్లమె ంటే సమావేశంలో వరకు రాష్ట్ర అఖిల పక్షం ను ఢిల్లీ కి తీసుకవెళ్ళి కేం ద్రం పై ఒత్తిడికి తీసుకవచ్చి మాట ఇచ్చిన ప్రకారం 42% రిజర్వేషన్ ప్రకటించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101 జయంతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101 జయంతిని బిజెపి పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన్నారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్పేయి భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులుగా పార్టీ కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రధానిగా ఆయన ఈ దేశంలో ఎక్కువ కాలం పని చేయక పోయిన ప్రజల హృదయాలను గెలుచుకున్నటువంటి గొప్ప నాయకుడు అటల్ జి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచందర్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఆంద్యాల ఉదయ్ కుమార్,పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్,బిజెపి నాయకులు శివన్న గారి నవీన్ కుమార్,నరేష్,దిలీప్,వెంకటేష్, సురేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన ప్రజా ప్రతినిధులు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**




ముప్కాల్ మండల కేంద్రంలోని ఇటీవల ఎన్నికైన, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మోర్తాడ్‌లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ప్రజా ప్రభుత్వ ఆకర్షణీయమైన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళే లక్ష్యంగా తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నయ్య,వార్డు మెంబర్లు సతీశ్, శ్రీధర్, మయూర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముల శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, గోపీ,మల్లారెడ్డి,అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిదులకు పూర్వ విద్యార్థుల సన్మానం



**సూర్య బాల్కొండ / ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని 2005-06 పదోతరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థుల్లో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఒకరు బస్సాపూర్ సర్పంచ్ గా పోలంపల్లి శ్రీనివాస్, మరొకరు ముప్కాల్ 8వ వార్డు సభ్యులు చిల్కదినేష్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం నాడు తోటి స్నేహితులు అందరూ కలిసి ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2005 -06 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి.

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలో బుధవారం ఉదయం ఆర్టిసి బస్సు ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న మూడ బిచ్చు, తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, గురువారం చికిత్స పొందుతున్న మూడ బిచ్చు,ను పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## ఘనంగా మండలంలో క్రిస్మస్ వేడుకలు

**సూర్య రెంజల్**

మండలంలోని నీలా క్యాంప్, వీరన్న గుట్ట,దుపల్లి, బాగేపల్లి, తాడి బిలోలి గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలలో తెల్లవారు ఝామున నుండి ప్రార్థనలను ప్రారంభించారు. చర్చిలలో కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. క్రిస్మస్ స్ఫూర్తి సమాజంలో సామరస్యం, సద్భావాన్ని ప్రేరేపిస్తుందన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులంతా పవిత్ర పండుగగా జరుపుకుం టారన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ వినోద్, సిస్టర్స్ పోర్లా, చర్చి నిర్వాకులు బాల్ రాజు, డిష్ రాజు, సింహరాయలు, ఎమ్ ఎల్ రాజు, వార్డు సభ్యురాలు జ్యోతి మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## 127 చెక్కుల పంపిణీ

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో గురువారం తహసీల్దార్ విఠల్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు, బోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. లబ్దిదారులకు సుదర్శన్ రెడ్డి 127 చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు.

# ఏసుప్రభు జీవితం ప్రపంచానికే ఆదర్శం.

## - పోచారం శ్రీనివాస్ రెడ్డి.

**సూర్య బాన్సువాడ రూరల్**

ఏసుప్రభు జీవితం ప్రపంచంలోనే అందరికీ ఆదర్శ ప్రాయమని,భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని మతా లను సమానంగా గౌరవించే దేశం భారతదేశమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పండుగ సంద ర్భంగా గురువారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతి థిగా హాజరయ్యారు.ఈ కార్య క్రమంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చర్చి ఫాదర్‌తో పాటు చర్చి కమిటీ సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజులకు ఘన స్వాగతం పలికా రు.ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రజాప్రతి నిధు లకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం చర్చి ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి కేకు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు



తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన పోచారం శ్రీనివాస్ రెడ్డి భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్,సిక్కు అనే తేడా లేకుండా అన్ని మతాలను సమానంగా గౌరవించే సంప్రద ాయం భారతదేశానిదేనని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశం మత సామరస్యానికి ఆదర్శం గా నిలుస్తోందని పేర్కొన్నారు.ఏసుప్రభు జీవితం ప్రేమ, క్షమ, సేవ అనే విలువలకు ప్రతీక అని,మానవాళి అంతటిలో ఆనందం,శాంతిని నింపిన మహనీయుడని కొని యాడారు. క్రిస్మస్ పండుగసందర్భంగా ప్రజలం దరూ సుఖశాంతులతో ఉండాలని,ఏసుప్రభు ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.చర్చి ఫాదర్ చర్చిలో సేవల నిర్వహణకు డబుల్ బెడ్ రూమ్ గల నివాస గృహం అవసరమని కోరగా, వెంటనే స్పందించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ఫాదర్ నివాసం కోసం ఇంటి నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ ప్రకటనతో చర్చి కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో చర్చికమిటీ సభ్యులు జేమ్స్, ప్రశాంత్, శాంతి కుమార్, దేవసేనతో పాటు పలువురు క్రైస్తవ సంఘ పెద్దలు,విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ వేడుకలు పర స్పర ప్రేమ,మత సామ రస్యం ప్రతిబింబించేలా సాగాయి.

# బానోత్ వెన్నెలకు ఆర్థికసహాయం అందించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం సోమారిపేట గ్రామానికి చెందిన బానోత్ వెన్నెల కియాఘర్ పర్వతాన్ని ఆదిరోహించడానికి వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానం చేసి వీడ్కోలు పలికిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లా డుతూ మొదట తాను ఈ రంగంలో అడిగిన ప్పుడు గతంలో ఎమ్మెల్యేగా గెలవక ముందు 25 రూపాయల ఆర్థిక సహాయం చేశారని, తర్వాత దక్షణ ఆఫ్రికా దేశంలోని టాంజానియా లోని 5847 మీటర్ల ఎత్తు గల కిలిమంజారో నీ అధిరోహించడం జరిగిందనీ, ప్రస్తుతం హిమాలయాలను అధిరోహించే క్రమంలో శిక్షణలో భాగంగా ప్రస్తుతం లే లధ్థాక్ లో ఉన్న 6100 మీటర్ల ఎత్తైన కియాఘర్ పర్వతాన్ని



అధిరోహించేందుకు ఈ నెల 28 న లే లడ్డక్ నుండి ప్రారంభించనున్న సందర్భంగా కామారెడ్డి నుండి ప్రారంభం అయి కామారెడ్డి కి చేరుకునే వరకు అయ్యే ఖర్చు సుమారు 5 లక్షల 50 రూపాయలు తన చిన్ననాటి మిత్రులు అయినటు వంటి %ణతీ% విజయ్, ఆనంద్, %ణతీ% దినేష్ రెడ్డి, %ణతీ%రవీందర్ రెడ్డి, వ్యాపార వేత్త గబ్బుల శేఖర్ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అందరూ కలిసి ఇవ్వడం జరిగిందనీ వారికి కృతజ్ఞతలు తెలిపింది. బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్ మాట్లాడుతూ పర్వతాధిరోహణ కు బానోత్ వెన్నెల అడిగిన వెంటనే తన సొంత డబ్బులు 5 లక్షల 50 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా అన్ని రకాల సౌకర్యాల కల్పనలు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కృషి చేశారని, ఈ రకంగా కామారెడ్డి నియోజక వర్గానికి చెందిన యువత క్రీడలు, చదువులు, ఇతర రంగాల్లో నైపుణ్యం ప్రదర్శించిన వారికి తన వంతుగా సహాయ సహకారాలు అందించడంలో కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ముందుంటారని అన్నారు. ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ కామారెడ్డి నియోజ కవర్గం అన్ని రంగాల్లో ముధంజలో ఉండాలన్నదే %ఖు=% గారి కళ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 27 నుండి 31 వరకు తృతీయ పుష్కర మహా కుంభాభిషేకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... కామారెడ్డి అయ్యప్ప ఆలయ 36వ మండల పూజ సందర్భంగా ఈ నెల 27వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు తృతీయ పుష్కర మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 26వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లా కేంద్రంలోని ధర్మశాల నుంచి మహిళలు నది జలాలను కలిశాలతో అయ్యప్ప ఆలయం వరకు తీసుకు వస్తారని తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి ప్రతి రోజు ఉదయం 75 జంటలతో శత చండీ హెూమము, 30వ తేదీ వరకు రోజు రాత్రి 8:30 కు హంస వాహనము, పులి వాహనము, గజవాహనము, అశ్వవాహనములతో స్వామివారి ఊరేగింపు నిర్వహించబడునని తెలిపారు. 30వ తేదీ ఉదయం ఏడు గంటలకు అయ్యప్ప ఆలయం నుండి ఆభరణాల ఊరేగింపు, 31వ తేదీ శతకలుష కుంబాభిషేకాలు, సాయంత్రం స్వామి వారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం రాత్రి అల్పాహారం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్, అన్నదాన సేవా సంఘం అధ్యక్షుడు మానస రాజేందర్, నూకల ఉదయ్, కుంబాల రవి యాదవ్,పంపరి లక్ష్మణ్, నక్క శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన ముందుగా యేసు క్రీస్తు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం క్రైస్తవ సోదరులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ, ప్రేమ, కరుణ, త్యాగం, మానవ సేవలే యేసు క్రీస్తు బోధనల సారమని పండ్ల రాజు పేర్కొన్నారు.దేశంలో అన్ని మతాలు, కులాలు, వర్గాలు ఐక్యతతో కలిసి ఉండాల్సిన అవసరం ఉందని, క్రిస్మస్ వంటి పండుగలు సామాజిక సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మతసామరస్యానికి కట్టుబడి ఉందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొడుగుల శ్రీనివాస్, కరంగుల అశోక్ రెడ్డి, జమీల్, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కళ్లెం సత్యం, యూనుస్ క్రైస్తవ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.





# పలువురు సర్పంచులకు సన్మాన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అమీనాపూర్, పడగల్, అంక్సాపూర్, కుకునూరు, వెంకటాపూర్, లక్కోరా తదితర గ్రామాల సర్పంచులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లక్కోర సుభాష్ శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి తగు సూచనలు చేస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధి చేసినట్లయితే మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే గల్లీ నుంచి ఢిల్లీ దాకా పీఠం దక్కించుకోవచ్చు అని అన్నారు. చిన్న వయసులోనే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ సర్పంచులు అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగాం రాములు చిన్నారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ఉన్నారు.



# వాజపేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**సూర్య- భిక్కనూర్**

దేశ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ చెప్పారు. గురువారం అటల్ బిహారీ వాజపేయి 101 జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజపేయి మన దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని, పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోదాత్తుడని, పోఖ్రాన్ అణు పరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడని,సుపరిపాలనకు నిలువెత్తు రూపం, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్,పొన్నాల రంజిత్,జిల్లా కోశాధికారి రమేష్ రెడ్డి,కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, నాగభూషణం,పవన్, రామచంద్రం,మహేందర్ రెడ్డి,సుజిత్,సాయిరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు. ఆయన గురువారం బోనాల్,కొర్పోల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.బోనాల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా రాజాగౌడ్, కొర్పోల్ గ్రామ అధ్యక్షుడిగా బ్యాగరి సాయిలును ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం బోనాల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించామన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఎల్లారెడ్డి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు.అప్పటివరకు కార్యకర్తలు సమన్వయం పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూదాం సాయిలు, మాజీ ఎంపీటీసీలు గన్ను నాయక్,విట్టల్,రూప్ సింగ్,మాజీ సర్పంచ్ లు గాండ్ల నర్సింలు,బండి నర్సింలు,సాయ గౌడ్,శ్రీకాంత్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాముని శ్రీనివాస్,దాసరి పరువయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన వాడి సర్పంచ్ వార్డ్ సభ్యులు

**సూర్య వేల్పూర్**

మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందిన సర్పంచ్ గోలి రమ్య, ఉపసర్పంచ్ గోలి లింబాద్రి, అలాగే వార్డు సభ్యులు సౌజన్య, శ్రీధర్, మోహన్ ,మాధురి, నాయకులు దాస్ లు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి తెలిపారు. మోర్తాడ్ లోని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారని అన్నారు. వారికి ముత్యాల సునీల్ రెడ్డి కాంగ్రెస్ కండువా పార్టీలోకి ఆహ్వానించారు.

